క్లుప్తంగా

చురుగ్గా రోడ్డు నిర్మాణ పనులు



రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

సారవకోట: మండలంలోని కుమ్మరిగుంట గ్రామంలో మండల పరిషత్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. ఈ గ్రామంలోని రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు మండల పరిషత్ నిధులు కొంత మేర వెచ్చించడంతో 350 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు.

24న ఆలయ వార్షికోత్సవం

హిరమండలం: హిరమండలం మేజర్ పంచాయతీ చిన్నకోరాడలో గల చెవిటమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 24న నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ నిర్వాహకులు వి.ఆనందరావు శనివారం తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 25 అమ్మవారికి చల్లదం చేసి మొక్కులు తీర్చుకుంటారన్నారు. అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

శిథిలావస్థలో వంతెన



వంశధార ఎడమ కాలువపై శిథిలావస్థకు చేరుకున్న వంతెన

హిరమండలం: మండలంలోని కిట్టలపాడు గ్రామం వద్ద వంశధార ఎడమ ప్రధాన కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకుంది. వంతెన ఇరువైపులా గోడలు ప్రమాదకరంగా మారాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. వంతెన కింద భాగంలో పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ వంతెన పైనుంచి కిట్టలపాడు, కూర్మ, పూనిపేట, అంతకాపల్లి వెళ్లాలి. శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో మరో వంతెన నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ఏడాదిగా పలుమార్లు సంబంధిత వంశధార అధికారులకు వినతులు అందించినా ఫలితం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెన నిర్మించాలని కోరుతున్నారు.

నేటినుంచి త్రినాథస్వామి ఉత్సవాలు

హిరమండలం: మండలంలోని అంబావల్లి గ్రామంలో గల త్రినాథస్వామి ఆలయంలో (వైశాఖ మాస) ఉత్సవాలు ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నెల రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెలలో వచ్చే ఆదివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హిరమండలం, ఎల్.ఎన్.పేట, పాతపట్నం మండలాలతో పాటు ఒడిశా గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

24న ఆరాధనోత్సవాలు

హిరమండలం: భగవాన్ సత్యసాయి బాబా ఆరాధన ఉత్సవాలను మేజర్ పంచాయతీ హిరమండలం పెద్దకోరాడ ప్రేమసాయి వృద్ధాశ్రమంలో ఈ నెల 24న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆశ్రమ కమిటీ సభ్యులు ఎస్.సాయిబాబా, బెహరా సురేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం ఓం కారం, సుప్రభాతం, నగర సంకీర్తన, తండులార్చన, లిఖితనామ జపం, ప్రశాంతి పతాకావిష్కరణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆశ్రమంలో ఉన్న విఘ్నేశ్వరుడుకి, షిర్డీసాయినాథుడుకి, కృష్ణ భగవాన్‌కు ప్రత్యేక పూజలు చేపడతామన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరిగే కార్యక్రమాలు ప్రత్యక్షప్రసారం చేస్తామన్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు వైద్యపరీక్షలు, మందులు, దుస్తుల పంపిణీ, చలివేంద్రం ఏర్పాటు, సాయంత్రం బాలవికాస విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీవారి ఆలయంలో చందనోత్సవ శోభ



వరాహనృసింహస్వామి అవతారంలో వేంకటేశ్వరస్వామి

పోలాకి(నరసన్నపేట): సింహాద్రిఅప్పన్న చందనోత్సవం సందర్భంగా నరసన్నపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయికృష్ణ ఆధ్వర్యంలో శ్రీవారిని వరాహనృసింహస్వామి అవతారంలో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం వరకు అవతారాన్ని కొనసాగిస్తామని భక్తులకు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్



ముస్లింలతో కలిసి ప్రార్థనలో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం

● స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: అన్ని మతాలవారు సోదరభావంతో మెలగాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. రంజాన్ పండగ సందర్భంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని నూరానీ మసీద్‌లో ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదన్నారు. అల్లా దీవెనలతో ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు చేసిన ఉప వాసాలు, దీక్షలు ఫలించాలని, అల్లా దయ అందరిపై ఉండాలన్నారు. ముస్లింల శ్రేయస్సు కోసం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. అందరూ కలిసి కట్టుగా ఉండి సమైక్యత భావాన్ని చాటి చెప్పాలన్నారు. మాజీ కౌన్సిలర్ జె.కె.వెంకుబాబు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కుసుమంచి శ్యామ్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేపల్లి రమణ మూర్తి, కుప్పిలి సత్యనారాయణ, బొడ్డేపల్లి రాజు, సాదు చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

పోలాకి(నరసన్నపేట): నరసన్నపేటలోని జామియా మసీద్‌లో రంజాన్ వేడుకలును ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఇమామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ తరఫున పలువురు మాట్లాడుతూ జామియామసీదు అభివృద్ధికి కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ కో–ఆప్షన్ సభ్యులు షేక్ బాబ్జి, ఇమామ్, ఆరిఫ్‌ఖాన్, మదీనా పాల్గొన్నారు.



పోలాకి: నరసన్నపేటలోని జామియామసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా ధరిత్రీ దినోత్సవం



సరుబుజ్జిలి: రైతులకు అవగాహన కల్పిస్తున్న రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధులు

సరుబుజ్జిలి: కాలుష్యం కోరలనుంచి భూమిని కాపాడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ప్రాంతీయ మేనేజర్ ఆర్.హరిబాబు తెలిపారు. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా మండలంలోని చిగురువలస గ్రామంలో రైతు తోటరాంబాబు వ్యవసాయ క్షేత్రంలో రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు శనివారం అవగాహన కల్పించారు. పంటకోతలు అనంతరం వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణ కలుషితమేకాకుండా, భూమి నిస్సారం అవుతుందన్నారు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సమన్వయకర్తలు అత్తులూరి లావణ్య, మనోజ్‌కుమార్, రాజ్‌కుమార్, జగదీష్, రైతులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలోని పెద్దపేట ఆర్ష్ స్వచ్ఛంద సంస్థలో డైరెక్టర్ నూక సన్యాసిరావు ఆధ్వర్యంలో ధరిత్రీ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వ హించారు. ప్రతిఒక్కరూ భూమిని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగం, రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని రైతులకు తెలియజేశారు. రైతులు, మహిళలు వివాహ దినోత్సవంరోజు, పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మొక్కలు నాటాలన్నారు. ఆర్ష్ కోఆర్డినేటర్ అనూప్, సీఈఓ బి.శంకరరావు, ఎం.రవీంద్రనాథ్ బట్లు, ఎఫ్‌పీసీ గణేష్, సూర్యనారాయణ, గౌతమి, ఆర్ష్ సిబ్బంది, బూర్జ, సీతంపేట మండలాల రైతులు పాల్గొన్నారు.



బూర్జ: అవగాహన కల్పిస్తున్న డైరెక్టర్ నూక సన్యాసిరావు

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి



హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

● ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: నియోజకవర్గంలో ప్రధానమంత్రి ఆవాస యోజన (పీఎంఏవై) గ్రామీణ పథకంలో భాగంగా 2,835 ఇళ్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హౌసింగ్ డీఈఈ వి.నర్సింగరావు, ఏఈఈలతో శనివారం సమీక్ష నిర్వహించారు. పీఎంఏవై పథకంలో 2,835 ఇళ్లకు గాను రూ.3.30కోట్లు నిధులు లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఇళ్లు పనులు నిర్మాణం వేగవంతం చేసిన వారికి రూ.6 కోట్లు నిధులు వారం రోజుల్లో జమ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో 138 జగనన్న కాలనీల లేవుట్‌లలో 3,163 ఇళ్లు మంజూరయ్యాయని, జగనన్న ఇళ్ల పనులను లబ్ధిదారులతో త్వరగా చేపట్టడానికి ప్రయత్నం చేయించాలని అధికారులకు సూచించారు. 2007లో ఎలక్షన్ ముందు నిర్మించిన ఇళ్లకు సంబంధించి సహాయ ఇంజినీర్ యాప్ ద్వారా నమోదు చేయడం జరిగిందని, ఈ యాప్‌లో ప్రస్తుత దశ ఫొటోలు తీసి అప్‌డేట్ చేయడం జరుగుతుందని డీఈఈ తెలిపారు. పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట జేఈలు జి.భాస్కరరావు, ఆర్.శ్రీనివాసరావు, కె.గణేష్, కె.మాధవరావు, కె.రమేష్ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

పాతపట్నం: సారవకోట ఎంఈఓగా పనిచేస్తున్న మడ్డు వెంకటరమణ తల్లి నరసమ్మ ఇటీవల మృతి చెందారు. పాతపట్నం మండలం కొరసవాడ గ్రామంలోని ఎంఈఓ ఇంటికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం వెళ్లి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కె.అర్జునుడు, ఎం.తాతయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా వీవర్స్ అధ్యక్షుడు మంచు చంద్రయ్య, పార్టీ నాయకులు నల్లి జగదీశ్వరరావు, కర్రి లక్ష్మీనారాయణ, రమేష్‌నాయుడు తదితరులు ఉన్నారు.

పసుపురెడ్డి కుటుంబానికి..

కొత్తూరు: మండలంలోని మహసింగి కాలనీకి చెందిన పైడికులం సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు, వైస్సార్‌సీపీ నాయకుడు పసుపురెడ్డి వెంకటరావు ఇటీవల మృతి చెందారు. మృతుడి భార్య మాందాసి, కుమారులు అశోక్, నవీన్, పవన్‌లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి పరామర్శించారు. వెంకటరావు చిత్రపటానికి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, వైస్సార్‌సీపీ నాయకుడు లోతుగెడ్డ తిరుపతిరావు, గండివలస ఆనందరావు, వనుము లక్ష్మీనారాయణ, పంకజ దాస్, యందవ రవికుమార్ ఉన్నారు.



కొత్తూరు: వెంకటరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బోర్లు బాగుచేశారు



సరుబుజ్జిలి: బోరు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సరుబుజ్జిలి: బోరు పనిచేయకపోవడంతో సుభద్రాపురం గ్రామస్తులంతా కలిసి డకరవలస పంచాయతీ సర్పంచ్ సురవరపు తిరుపతిరావు దృష్టికి తెచ్చారు. ప్రజల నీటి కష్టాలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ శనివారం బోరు మరమ్మతులు చేయించారు. తాగునీరు అందించడంతో సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



ఆమదాలవలస రూరల్: తాగునీటి బోరుకు మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

తాగునీటి బోరుకు మరమ్మతులు

ఆమదాలవలస రూరల్: మండలంలో నిమ్మతొర్లాడ గ్రామంలో తాగునీటి బోరుకు శనివారం మరమ్మతులు చేపట్టారు. వారం రోజుల నుంచి బోరు మొరాయించడంతో సర్పంచ్ సోమరాజు శ్రీదేవి దృష్టికి స్థానికులు తీసుకువెళ్లారు. వేసవికాలం దృష్ట్యా తాగునీటికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పంచాయతీ నిధుల నుంచి బోరుకు మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తీసుకువచ్చారు.

పొంచి ఉన్న ప్రమాదం



పురుషోత్తపురం వద్ద శిథిలమైన రక్షణ గోడ

సరుబుజ్జిలి: పురుషోత్తపురం నుంచి రొట్టవలస వరకు గల ఆర్‌అండ్‌బీ రహదారిలో ఓపెన్‌హెడ్ చానల్ వద్ద ఉన్న బ్రిడ్జీ రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఈ ప్రాంతానికి వచ్చేసరికి ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ ప్రదేశంలో ఎటువంటి హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం గమనార్హం.

రోజంతా కూల్.. కూల్



కొత్తూరులో చల్లబడిన వాతావరణం

కొత్తూరు: వాతవరణలో మార్పులు రావడంతో మండలంలో శనివారం వేకవజామునుంచే గాలులు వీచాయి. ఉదయం చిరుజల్లు కురవడంతో వాతవరణ చల్లబడింది. రోజంతా మబ్బులు కాయడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రెండు వారాల నుంచి విపరీతమైన ఎండలు కాయడంతో ఉక్కపోతతో ప్రజలు అల్లాడుతున్న తరుణంలో వాతావరణ చల్లబడటంతో ఉక్కపోత నుంచి ఊరట లభించింది.

వైశాఖ పూజలకు సర్వం సిద్ధం

అరసవల్లి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం తొలి వైశాఖ ఆదివారం పూజలకు సిద్ధమైంది. భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా ఎండ నుంచి రక్షణగా ఉండేలా టెంట్లు, మంచినీటి సౌకర్యాలు చేపట్టారు. రూ.500 విశిష్ట దర్శనం, ప్రత్యేక దర్శనం రూ.100 టికెట్లను సంబంధిత క్యూలైన్లలోనే విక్రయించేలా ఏర్పాట్లు చేశారు. అంతరాలయంలో కూడా ప్రతి భక్తుడు మొక్కులు చెల్లించుకునేలా, ప్రత్యేక ప్రసాదాలు సమర్పించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే ఆర్జిత పూజలకు, సేవలకు మాత్రం అనుమతి ఇవ్వడం లేదు. భద్రతా చర్యల్లో భాగంగా ఆలయంలోనికి వెళ్లే భక్తులు సెల్‌ఫోన్లు, బ్యాగేజిలను వెంట తీసుకువెళ్లకుండా సెక్యూరిటీ సిబ్బందిని అప్రమత్తం చేశారు.

ఈశాన్యం గేటు నుంచే..

భక్తుల రాకపోకల్లో వస్తున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పర్వదినాలతో పాటు ఆదివారాల్లో అన్ని దర్శనాలకు ఆలయ ఈశాన్య గేటు నుంచే దర్శనానికి వచ్చేలా ఏర్పాట్లు చేశారు. గ్రామదేవత అసిరితల్లి అమ్మవారి ఆలయం పక్కనుంచి ఉన్న ఈమార్గం ద్వారా దర్శనాలకు వచ్చేలా టెంట్లు వేయించారు. తిరిగివెళ్లేందుకు కూడా ఇదే మార్గం సిద్ధం చేశారు. వీఐపీలు మాత్రం సింహద్వారం నుంచి రాకపోకలు చేయాల్సి ఉంటుంది. వాహనాల పార్కింగ్‌కు సింహద్వారం దగ్గర నాలుగు పాయింట్లను కేటాయించారు. వీటితో పాటు ప్రైవేటు పార్కింగ్ పాయింట్లు అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వన్‌టౌన్ ఎస్సై బలివాడ గణేష్ చర్యలు చేపడుతున్నారు.

పుష్కరిణి బదులుగా కుళాయిలు..

వైశాఖమాసంలో తలనీలాలు సమర్పించుకుని ఇంద్రపుష్కరిణిలో భక్తులు స్నానాలు చేసి మొక్కులు చెల్లించుకోవడం సంప్రదాయంగా వస్తోంది. అయితే ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించారు. ఈ నేపథ్యంలో భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా ఇంద్రపుష్కరిణి వసతి గదుల వెనుక భాగంగా సుమారు 60 కుళాయిలు(ట్యాపు)ను ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లు కూడా సిద్ధం చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ ఈఓ వి.హరిసూర్యప్రకాష్ 'సాక్షి'కి వివరించారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం



ఆమదాలవలస రూరల్: వెదుళ్లవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సారవకోట: సారవకోటలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తూరు: మహసింగిగూడలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సరుబుజ్జిలి: డకరవలసలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



హిరమండలం: హిరమండలంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: మారడికోటలో ఉపాధి వేతనదారులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, జగనన్న స్టిక్కర్లను అతికించారు.

– సాక్షి నెట్‌వర్క్

గ్రామ స్వరాజ్యమే లక్ష్యం



మహిళకు అభివందనం చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

● గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారానికే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రజలకు తెలిపారు. మొదలవలసలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నవరత్నాలు, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల లబ్ధిని చదివి వినిపించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిమెంట్ రోడ్డు, కాలువల నిర్మాణం చేపట్టాలని, ఉపాధి పనులు కల్పించాలని స్పీకర్‌కు గ్రామస్తులు కోరారు. అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి సమస్యల పరిష్కారానికి సూచనలిచ్చారు. ఎంపీపీ కిల్లి ఉషారాణి, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

పొందూరు మండలంలోని బొడ్డేపల్లి, మొదలవలస గ్రామాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటించారు. బొడ్డేపల్లి గ్రామంలో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.67 లక్షలతో పూర్తయిన మంచి నీటి కుళాయిలను శనివారం ప్రారంభించారు. మొదలవలసలో దాతలు రాజేంద్రకుమార్, బాలకృష్ణరాయ్ ఇచ్చిన స్థలంలో రూ.17.50 లక్షలతో వైఎస్సార్ హెల్త్ సెంటర్ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ బొడ్డేపల్లి శ్రీవల్లి, పూజారి సింహాచలం, మొదలవలస మురళి, బొడ్డేపల్లి గోపి, బొడ్డేపల్లి రమణ, అధికారులు పాల్గొన్నారు.



బొడ్డేపల్లిలో కుళాయిలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

నవోదయ మోడల్ పరీక్షకు విశేష స్పందన



బహుమతి అందజేస్తున్న ఎంఈఓ శాంతారావు

పోలాకి: సామాజిక స్పృహ కలిగిన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ట్రెజరర్ బమ్మిడి శ్రీరామమూర్తి తెలిపారు. శనివారం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నవోదయ మోడల్ పరీక్షను యూటీఫ్ ఆధ్వర్యంలో నరసన్నపేట శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో నిర్వహించారు. నాలుగు మండలాల నుంచి 450 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరయ్యారు. నియోజకవర్గ స్థాయి ప్రథమ బహుమతి జలుమూరు మండలం ఎచ్చెర్లపేటకు చెందిన డి.మణిదీప్ (91.25) కు ఎంఈఓ ఉప్పాడ శాంతారావు అందించారు. ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.